10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం 24 డిసెంబర్ 2024 పేజీలు 8




నిజాంపేట్ సర్వే నెంబర్ 283 పేరుతో.. 233/13 ప్రభుత్వ భూమిలో అపార్ట్మెంట్ నిర్మాణం..

# కబ్జాదారులకు అనుకూలంగా...

# తహాశీల్దార్ తప్పుడు నివేదిక

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కి ఆకుల సతీష్ ఫిర్యాదు..



- నిజాంపేట్ సర్వే నెం.283 పట్టా భూమిని చూపిస్తూ 233/13 ప్రభుత్వ స్థలంలో అపార్ట్మెంట్..
- బాచుపల్లి సర్వే నెంబర్ 454 ప్రభుత్వ స్థలంలో ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి అక్రమంగా రోడ్డు నిర్మాణం..
- కబ్జాదారులకు సానుకూలంగా బాచుపల్లి తహాశీల్దార్ తప్పుడు నివేదికలు..
- సోమవారం ప్రజావాణిలో ఆకులసతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 23:** ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులకి బాచుపల్లి తహాశీల్దార్ వత్తాసు పలుకుతూ, సర్కారు భూములను కట్టబెట్టేందుకు, తప్పుడు నివేదికలు ఇచ్చారని, మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు.. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి, సర్వే నెంబర్ 454 లో దాదాపు 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని..! ఆకృతి కన్‌స్ట్రక్షన్ సంస్థ ఆక్రమించుకొని, అప్రోచ్ రోడ్‌గా చూపిస్తూ హెచ్ఎండీఏ నుంచి అనుమతులు అక్రమగా పొందారని ఫిర్యాదులో పేర్కొన్నారు..అక్రమ అనుమతులతో నిర్మాణం పూర్తి చేసుకొని గేటు పెట్టుకొని దర్జాగా ప్రభుత్వ భూమి నుంచి మట్టిరోడ్డును వేసుకున్నారని సతీష్ తెలిపారు..గతంలో తాము పలుమార్లు ఫిర్యాదు చేయగా,

-2లో




ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి అప్రోచ్ రోడ్డు లేకపోయినా హెచ్ఎండిఏ పర్మిషన్‌తో అక్రమ నిర్మాణం..

ఆకృతి చూపించిన అప్రోచ్‌రోడ్డు స్థలం ఇదే.. సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ హెచ్చరిక బోర్డు..ఫైల్ ఫోటో..

## తెలంగాణ హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు క్వాష్ పిటిషన్లు



- మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టులో పిటిషన్
- కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసిన కోర్టు
- ఈ నోటీసులు కొట్టివేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్లు

-2 లో


## ఈ నెల 30న తెలంగాణ కేబినెట్ సమావేశం

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి
- రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశం

-2 లో



# కబ్జాదారులకు అనుకూలంగా.. తహశీల్దార్ తప్పుడు నివేదిక..


GOVERNEMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From :
Tahsildar,
Bachupally Mandal,
Medchal-Malkajgiri District.

To:
The Deputy Collector & Law Officer,
Medchal-Malkajgiri District.

Lr.No C/178/2024, Dated: .03. 2024

Sir,

Sub: PRAJAVANI – Medchal-Malkajgir District - Bachupally Mandal - Complaints /Representations – forwarded for taking necessary action as per Rules in vogue and report compliance - Encroachments – Requested to take action – Report Called for - Reg.


Ref: 1. The Deputy Collector & Law Officer, Medchal-Malkajgiri District Lr. No. LP/338/2024-Bachupally (MD), dated: 31.01.2024.
2. Prajavani Petition MDBAC/E/2024/00001 by A. Sathish dated:- 29.01.2024.
3. HMDA File No. 1387/MED/PLG/HMDA/2023, Dt:24.02.2024
4. Joint report of the Mandal Giridawar, Bachupally Village and Mandal Surveyor Bachupally Mandal, dated: 11.03.2023.

******

I invite your kind attention to the subject and references cited where in vide 1st cited the Deputy Collector and & Law Officer, Medchal-Malkajgiri District has directed to take necessary action as per the rules in vogue and to submit compliance report to stop the illegal constructions and encroachment in FTL land of Sy. no. 453/1 of Bachupally Village.

As per the reference 3rd Cited, The HMDA has sent a Re-verification reminder File No. 1387/MED/PLG/HMDA/2023, Dt: 24.02.2024 regard on request to verify the complaints and whether any encroachments of NALA is made by Akruthi Constructions as alleged in complaint letter and submit report.

In this regard, vide reference 4th cited the matter has been got enquired by the Mandal Giridawar, Bachupally and Mandal Surveyor Bachupally Mandal has reported and submit that the Irrigation official said that the physical construction which is going on in the site is as per the Irrigation NOC Lr. No. EE/Irrg Divn No. 1/HYD/DB/DEE-T/AEE/D3/2022-23/1996, Dt: 14/11/2022 with an extent of 1576.48sq.mtrs and is not deviated. As per field inspection it is revealed that the construction of M/s Akruthi Constructions Rep. by Sri Ranga Raya Prasad is existing in sy.no.453 of Bachupally Village. The total extent of Sy no 453 is 0.17 gts i.e 1718.48 Sq.mtrs out of which 43 Sq mtrs is affected in bund area, and 99 Sq.mtrs affected in NALA buffer Zone and 1576.48


LOCATION SKETCH

SKETCH SHOWING SY. NO. 453&454 BACHUPALLY VILLAGE, BACHUPALLY MANDAL, MEDCHAL-MALKAJGIRI DIST.



INDEX

LAND DETAILS OF SURVEY NO:454/1 GOVT LAND AC 01 - 30 G

| S.NO: | DETAILS | EXTENT | MARK |
|---|---|---|---|
| 01 | EXISTING ROAD | 00 - 09 | |
| 02 | EXISTING TEMPLE | 01 - 07 | |
| 03 | ENCROCHMENT HOUSES | 00 - 14 | |

LAND DETAILS OF SURVEY NO:453 PATTA LAND

| S.NO: | SURVEY NO: | TOTAL EXTENT AC - G | MARK |
|---|---|---|---|
| 01 | 453 | 00 - 17 | |

NOC ISUED LAND

Prepared by
16-03-2024
SURVEYOR
BACHUPALLY MANDAL
MEDCHAL-MALKAJGIRI DIST

// Issued under RTI Act, 2005 //


MEDCHAL-MALKAJGIRI DIST



## పర్మిషన్ పట్టా భూమిలో.. నిర్మాణం ప్రభుత్వ భూమిలో..!

అధికారులు అక్రమార్కులు తోడై బరితెగించి ప్రభుత్వ భూములను కాజేస్తున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు.. నిజాంపేట్‌లో సర్వే నెంబర్ 283 పట్టా భూమిలో ఖాళీ స్థలం లేకపోయినా..! 400 గజాల్లో నిర్మాణ అనుమతులు పొందిన ఓ కబ్జాదారుడు రెవెన్యూ అధికారులకి ముడుపులు సమర్పించుకొని.. పక్కనే ఉన్న నిజాంపేట్ సర్వే నెంబర్ 233/13 ప్రభుత్వ భూమిని 400 గజాల స్థలం ఆక్రమించుకొని, సర్వే నెంబర్ 283 చూపిస్తూ అనుమతులు పొంది, 2021 నుంచి నిర్మాణానికి యత్నించగా అప్పటి రెవెన్యూ అధికారులు, పలుమార్లు కూల్చివేతలు చేపట్టినా..! గత సెప్టెంబర్ 2024 బాచుపల్లి ప్రస్తుత ఎమ్మార్వో ప్రత్యక్షంగా, పరోక్ష సహకారంతో నిర్మాణం పూర్తి చేయడంపై ఆకుల సతీష్ పలుమార్లు ఫిర్యాదు చేయగా, బిల్డర్ మేడ్చల్ జిల్లా కోర్టులో (ఓఎస్ నెంబర్ 135/2024) అక్రమ భవన నిర్మాణ దారుడు కోర్టు నుండి స్టే తెచ్చుకున్నప్పటికీ..! సదరు అక్రమ అపార్ట్‌మెంట్‌ను తొలగించేందుకు..! ఇప్పటివరకు కౌంటర్ ఫైల్ చేయకపోవడం రెవెన్యూ అధికారుల లంచగొండితనానికి నిదర్శనం.. అక్రమ నిర్మాణదారుడు హైకోర్టుకు (WP:32467/2024) వెళ్లినా కూడా హైకోర్టు కేసు కొట్టి వేయడం జరిగింది.. అయినప్పటికీ మండల రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే లక్షలు చేతులు మారినట్లు స్పష్టమవుతుంది.. ప్రభుత్వ భూమి ఆక్రమణ దారులు, భవన నిర్మాణ దారులతో కుమ్మక్కై బిల్డర్‌లకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు.. అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించి, కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని,సహకరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు..

బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో 16 క్లాసుల నిర్మాణం కోసం 1500 గజాల స్థలం తక్షణమే సర్వేనెంబర్ 2లో కేటాయించాలని లేని యెడల, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ సాఫ్ట్‌వేర్ కంపెనీ తమ ఫండ్‌ను వేరే స్కూళ్ళకి బదిలీ చేసే అవకాశం ఉందని దక్షిణ ప్రభుత్వ స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని సతీష్ కోరారు..ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ ,అరుణ్ రావు ,శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From:
L. Phool Singh,
Bachupally Mandal,
Medchal-Malkajgiri District.

To
The Commissioner,
Nizampet Municipal Corporation

Lr. No.B/ 353/2024 dated: 15-11-2024.

Sir,

Sub: Govt. Lands – Medchal-Malkajgiri District – Bachupally Mandal – Bachupally village – Complaint filed on encroachment of Govt. Land – Sy No.454-Request for fencing - submitted -Regarding.

Ref: 1. A/o Akula Sathish addressed to the District Collector.
2.Report of the Mandal Girdawar, Bachupally dt:23.08.2024

-o0o-

I invite kind attention to the reference 1st cited, wherein one Sri A.Sathish has made allegation that M/s Aakruthi Constructions had encroached in Govt. Land bearing Sy No.454 of Bachupally Village & Mandal.

It is submitted that as per the Revenue Record for the Pahani year 2015-16 of Bachupally Village the Sy No.454 to an extent Ac 01.32 gts is classified as follows:

| Sl No. | Village | Sy No | Extent | Classification | Name of the Pattadar | Name of the Possesor |
|---|---|---|---|---|---|---|
| 01 | Bachupally | 454/1 | (Ac 01-30 | Sarkari | Porampogu | Sarkari |
| 02 | Bachupally | 454/2 | (Ac 00.02gt | Sarkari | Porampogu | Sarkari |

In this regard it is submitted through ref 2nd cited the Mandal Girdawar enquired and reported that during field inspection it was observed that M/s. Aakruthi Constructions have been constructing the G+5 floor Apartment in Sy.No. 453 to an extent Ac 00.17gts is classified as Patta Land as per Dharani Revenue Record of Bachupally Village, but it was observed that they are using the Government land of Sy.No. 454 of Bachupally Village as approach road to the said apartments.


Further, Mandal Girdawar has Proceeded to the site owners and have informed that the Govt land which they are using as approach road subsequently erected the sign board indicating that Sy.No. 454 falls under Government land.

In this regard you are kindly requested to fencing the above Govt land in Sy No.454 of Bachupally Village & Mandal so as to protect the Government Land.

Nizampet Municipal Corporation
INWARD
No.
Date: 19/11/24
Sign

Yours faithfully,
TAHSILDAR,
BACHUPALLY MANDAL

Copy submitted to the Revenue Divisional Officer, Malkajgiri Division for kind information.


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From
Sri. L. Phool Singh
Tahsildar,
Bachupally Mandal.

To
The District Collector,
Medchal-Malkajgiri District.

Lr.No.B/ 716 /2024, dated: .08.2024.

Sub:- Illegal Encroachments - Medchal-Malkajgiri District -Nizampet Village Bachupally Mandal - Sy. No.233/13 & 15 - Report call for - Report Submitted - Reg.

Ref:- 1. The Collector , Medchal - Malkajgiri District Lr. No. LP/1502/2024, dt: 24.06.2024.
2. The Tahsildar Bachupally Mandal Memo. No. B/716/2024, dt: 01.08.2024.
3. The Joint Inspection report of the Mandal Surveyor and Mandal Girdawar, dt: 12.08.2024.

-o0o-

I invite kind attention to the reference 1st cited, wherein the Collector Medchal - Malkajgiri District has forwarded the prajavani petition filed by Sri. A. Sathish BJP NMC Unit has requested to enquiry in to the matter on illegal encroachments in Sy. No.233/13 & 15 situated at Nizampet Village, Bachupally Mandal.

Further it is submitted that vide reference 2nd cited this office has issued a memo to the Mandal Surveyor and Mandal Girdawar of this office for enquiry in to the matter submit the detailed report on illegal encroachments in Sy. No. 233/13 & 15 situated at Nizampet village Bachupally Mandal.

Further it is submitted that vide reference 3rd cited , the Mandal Surveyor and Mandal Girdawar of this office has proceeded to filed enquiry it is revealed that the encroacher has encroached the land by way of producing related documents to Sy. No. 283/p which is a patta land and also got HMDA permission bearing no. 003465/BP/HMDA /0408 /MED/2021, dt 24.11.2021 in Sy. No. 283/P to an extent of Ac. 334.40 Sq. Mtrs , but they are constructing the building in Sy. No. 233/13 situated at Nizampet Village which is Government land that we stopped the construction work and also demolished partially (Photos are enclosed herewith).

// Issued under RTI Act, 2

In light of the above, the subject site is located in Sy No.233/13 it is requested that since the above intimation letter for which it was directed to pay betterment charges for according permission duly stating to be in Sy No. 283 of Nizampet village is physically falling in Sy.No 233/13 of nizampet village .Hence it is requested to address a letter to the HMDA through the District Collector , Medchal-Malkajgiri

- మొదటి పేజీ తరువాయి

తూతూ మంత్రంగా గత అక్టోబర్ నెలలో ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టిన బాచుపల్లి తహశీల్దార్..! హెచ్ఎండిఏ, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి మార్చిలోనే తయారుచేసిన రిపోర్ట్‌ను..! ఆకృతి నిర్మాణ సంస్థ ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని నవంబర్ 23–2024 రిపోర్ట్ (Lr. no C/178/2014) ఎమ్మార్వో సబ్మిట్ చేయడం చూస్తేనే..! ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి అనుకూలంగా తహశీల్దార్ పనిచేస్తున్నట్లు అర్థమవుతుందని ఆకుల సతీష్ ఆరోపించారు.. అంతేకాకుండా, తాము అడిషనల్ కలెక్టర్‌కి చేసిన ఫిర్యాదు మేరకు నిజాంపేట కమిషనర్‌కి ప్రభుత్వ భూమి 454కి ఫెన్సింగ్ వేయాలని లెటర్ (Lr.no.B/353/2024) రాస్తూ..! ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి అప్రోచ్ రోడ్ లేదు కానీ..! ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454 నుంచి అప్రోచ్ రోడ్డుగా చూపిస్తూ వాడుతున్నారని మరొక రిపోర్ట్‌ని సిద్ధం చేసి, నవంబర్ 17న నిజాంపేట కమిషనర్‌కి, మల్కాజిగిరి ఆర్డీవోకి లేఖ రాయడం..! బాచుపల్లి ఎమ్మార్వో ద్వంద వైఖరితో తేటతెల్లం అయిందని ఆరోపించారు.. ఆకృతి కన్‌స్ట్రక్షన్ కోసం ఒక్కొక్క అధికారి ఒక్కో విధంగా నివేదికలు ఇస్తున్నారని సతీష్ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు..! అప్రోచ్ రోడ్ లేనందున, హెచ్ఎండిఏ అనుమతులు రద్దు కాకుండా..! బాచుపల్లి తహశీల్దార్ ప్రత్యక్షంగా సహకరించడం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు..

# ఈ నెల 30న తెలంగాణ కేబినెట్ సమావేశం

హైదరాబాద్ పెన్ పవర్:ఈ డిసెంబర్ 30న తెలంగాణ మంత్రివర్గం సమావేశం కానుంది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

**స్వయం సహాయక బృందాలకు శుభవార్త**

స్వయం సహాయక బృందాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి కోసం తొలి విడతలో 231 ఎకరాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సీఎస్ శాంతికుమారి వెల్లడించారు. స్వయం సహాయక బృందాలకు ఉపాధి కల్పన, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఎలక్ట్రికల్ బస్సుల ఇవ్వడంపై సీఎస్ ఈరోజు సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఐదు జిల్లాల్లో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు ఆలయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు.

# తెలంగాణ హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు క్వాష్ పిటిషన్లు

హైదరాబాద్ పెన్ పవర్:మేడిగడ్డ నిర్మాణానికి సంబంధించిన కేసులో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ గతంలో భూపాలపల్లి కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గత జులై 10న కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని వారు తాజాగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు.

- భగత్‌సింగ్ నగర్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న కేటుగాళ్ళు..
- సుమారు 16 ప్లాట్‌లలో గదులు నిర్మించి ఒక్కో ప్లాట్ రూ.50 లక్షలకు విక్రయిస్తున్నారు..
- అటు రెవెన్యూ అధికారులు.. ఇటు మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు..




# గాజులరామారం సర్కిల్-26 కార్యాలయం ముందు ధర్నా..

- డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న చింతల్ బగత్‌సింగ్ నగర్ వాసలు..
- ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న పట్టించుకోరా..?
- గాజులరామారం సర్కిల్-26 కార్యాలయం ముందు భగత్ సింగ్ నగర్ కాలనీ వాసుల ధర్నా..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, డిసెంబర్ 23:** ప్రభుత్వ భూమిలో ఆక్రమణలతో అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని..! గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 కార్యాలయం ముందు కాలనీ వాసలు ధర్నా నిర్వహించారు.. 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని దోబీ ఘాట్ వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న కనమవ్జా వ్యవహారంపై కాలనీ వాసులు దర్నాకు దిగారు..కొందరు భూ కబ్జాదారులు ఖాళీ స్థలాన్ని చదునుచేసి ప్లాట్‌లుగా విభజించి, లక్షల రూపాయలకు విక్రయిస్తున్నారని పత్రికల్లో వార్తలు వచ్చినా..! స్థానికులు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో సోమవారం గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.. అధికారులు మాత్రం ఆ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడంపై భగత్ సింగ్ నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. భగత్ సింగ్ నగర్ లోని దోభీఘాట్ వద్ద కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ దాదాపు 16 రూములను నిర్మించి ఫ్లాట్‌కి రూ. 50 లక్షల చొప్పున వసూళ్ళకు పాల్పడుతూ, అమాయకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.. ఈ కబ్జా విషయంపై అటు తహశీల్దార్‌కి, ఇటు మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.. ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన అధికారులు..!

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతోనే ఈ ధర్నాకు దిగినట్లు తెలిపారు..ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఈ ధర్నా కార్యక్రమంలో కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు..

# మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో.. 94 ఫిర్యాదులు..

## ప్రజావాణి దరఖాస్తులపై సత్వరమే పరిష్కరించాలి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..





అర్జీలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్వో శంకర్ కుమార్..



మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 23:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రుల సమస్యల అర్జీలను ఇంఛార్జి డిఆర్ఓ శంకర్ కుమార్‌తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (94 ) ఫిర్యాదులు అందాయ న్నారు.. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల్లో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# అల్లు అర్జున్ మామకు ఫోన్ చేశా... కూర్చొని మాట్లాడదామని చెప్పాను




**హైదరాబాద్ పెన్ పవర్:** సినీ నటుడు అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డికి తాను ఫోన్ చేశానని, ఒకట్రెండు రోజుల్లో కూర్చొని మాట్లాడదామని చెప్పానని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అల్లు అర్జున్ మామ కాంగ్రెస్ నేత అని, ఆయన తనకు మంచి స్నేహితుడు అన్నారు. గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీని చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు, దీపాదాస్ మున్షీ ఉన్నారనే సమాచారంతో ఆయన గాంధీ భవన్‌కు వెళ్లారు. చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లిన సమయంలో మహేశ్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో ఉన్నారు. దీంతో దీపాదాస్ మున్షీని కలిసి వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మహేశ్ కుమార్ గౌడ్ ఆయనకు ఫోన్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి వచ్చినప్పుడు తాను మీడియా సమావేశంలో ఉన్నానని, దీంతో మున్షీని కలిసి వెళ్లిపోయినట్లు చెప్పారు. దీపాదాస్ మున్షీతో చంద్రశేఖర్ రెడ్డికి పెద్దగా పరిచయం లేదని, దీంతో తొందరగా మాట్లాడి వెళ్లిపోయారన్నారు. దీంతో తాను ఫోన్ చేశానని, కూర్చొని మాట్లాడుకుందామని చెప్పానన్నారు.

# సీఎం రేవంత్ సార్.. మీరు కరెక్ట్.. టికెట్ ధరలు పెంచొద్దు: సినిమా ఎగ్జిబిటర్స్ ఫుల్ సపోర్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనతో తెలంగాణ గవర్నమెంట్ వర్సెస్ టాలీవుడ్‌గా పరిస్థితి మారింది. సంధ్య థియేటర్ ఘటనపై సినీ ప్రముఖులు వ్యవహరించిన తీరుతో ఆగ్రహానికి లోనైన రేవంత్ సర్కార్.. ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోస్, టికెట్ రేట్ల పెంపు ఉండదని చెప్పి టాలీవుడ్ పెద్దలకు బిగ్ షాక్ ఇచ్చింది. మొత్తానికి పుష్ప 2 మూవీ ఇష్యూ అటు సినీ.. ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లో దుమారం రేపుతోన్న వేళ.. తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది.

ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోస్‌కు, సినిమా టికెట్ రేట్ల పెంపుకు అనుమతి ఇవ్వబోమన్న సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయానికి ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న డెసిషన్ కరెక్ట్ అని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించింది. టికెట్ ధరలు భారీగా పెంచడం వల్లే ఆడియన్స్ థియేటర్స్ కు రావడం లేదని అభిప్రాయం వ్యక్తం చేసింది. చైనా, అమెరికాలతో పోల్చితే ఇండియాలో థియేటర్స్ తగ్గుతున్నాయని.. టికెట్ రేట్లు పెంచడమే ఇందుకు కారణమని పేర్కొంది. ధరల పెంపు వల్ల టాకీసుల్లో సినిమాలు ఎక్కువ రోజులు ఆడే పరిస్థితి లేకుండాపోయిందన్నారు. మూవీ విడుదలైన నాలుగు వారాల తర్వాతైన ప్రేక్షకులు సినిమా చూస్తారు కానీ ధరల పెంపు వల్ల థియేటర్‌లో మూవీ చూసేందుకు ఆసక్తి చూపించడం లేదన్నారు. టికెట్ రేట్ ఫిక్స్‌గా ఉండటమే బెటరని.. అది మాకు కూడా చాలా మంచిదని అభిప్రాయం వ్యక్తం చేసింది ఎగ్జిబిటర్స్ అసోషియేషన్. ఏపీలో కూడా తెలంగాణ మాదిరిగానే ఫిక్స్ టికెట్ రేట్ పెట్టాలని ఏపీ ప్రభుత్వాన్ని ఎగ్జిబిటర్స్ అసోషియేషన్ రిక్వెస్ట్ చేసింది.

# కాలు మోపితే కాటికే... డేంజరస్ మృత్యు గుహ ఇది!

**హైదరాబాద్ పెన్ పవర్:**అదో గుహ... లోపలికి వెళ్లేందుకు చిన్న ద్వారం... చూడటానికి మామూలుగానే కనిపిస్తుంది... కానీ అందులో అడుగుపెట్టారా... అప్పటికప్పుడే ప్రాణాలు హరీమన్నట్టే! చిన్నా పెద్దా ప్రాణులేవైనా సరే ఆ గుహలోకి వెళితే అంతే! ఇంతకీ ఆ గుహ ఎక్కడుందో తెలుసా? దక్షిణ అమెరికా ఖండంలోని కోస్టారికా దేశంలో 'పోవాస్ అగ్నిపర్వతం పక్కన అడవుల మధ్యలో ఉంది. అది ఎంత డేంజర్ అంటే... దానిపేరే 'కేవ్ ఆఫ్ డెత్' అంటే మృత్యు గుహ.

**గుహ ద్వారానికి సమీపంలోకి వెళితేనే...**

గతంలో ఓ వ్యక్తి ఈ గుహ ద్వారానికి సమీపంలోకి వెళ్లాడు. ఒకట్రెండు నిమిషాల్లోనే తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీనితో ఈ గుహ గురించి ప్రపంచానికి తెలిసింది. అంతేకాదు ఆ గుహ లోపలికి వెళ్లిన చిన్న చిన్న జీవులు అప్పటికప్పుడే చనిపోతున్నట్టుగా గుర్తించారు. దీని గురించి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కోస్టారికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ శాస్త్రవేత్తలు వెళ్లి పరిశోధన చేశారు.




**అగ్ని పర్వతం ప్రభావంతో...**

అది చిన్నపాటి గుహనే అయినా... దాని నుంచి అత్యంత తీవ్ర స్థాయిలో కార్బన్ డయాక్సైడ్ వెలువడుతున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. సమీపంలోని అగ్నిపర్వతం కారణంగా భూమి పొరల్లోని పగుళ్ల ద్వారా ఈ గుహలోకి కార్బన్ డయాక్సైడ్ లీకవుతున్నట్టు తేల్చారు. అది ఎంత అంటే ప్రతి గంటకు ఏకంగా 30 కిలోల కార్బన్ డయాక్సైడ్ వస్తున్నట్టు గుర్తించారు.

**ప్రవాహంలా కార్బన్ డయాక్సైడ్...**

కార్బన్ డయాక్సైడ్ సాధారణ గాలికన్నా బరువుగా ఉంటుంది. అందువల్ల గుహలో నుంచి వెలువడుతున్న ఆ వాయువు... అడుగుకు చేరి, ఒక ప్రవాహంలా బయటికి వస్తూ ఉంటుంది. కొందరు ఔత్సాహికులు ఆ గుహ వద్దకు వెళ్లి ఈ కార్బన్ డయాక్సైడ్ ప్రవాహాన్ని చూపడానికి వీడియోలు చేశారు. ఒక దివిటీ వెలిగించి... ఆ గుహలో పెడితే, అది వెంటనే ఆరిపోయి, పొగ కార్బన్ డయాక్సైడ్ తో కలసి ప్రవాహంలా బయటికి వస్తూ కనిపిస్తుండటం గమనార్హం.

### పుష్ప2 ప్రీమియర్ షో దెబ్బ: సీఎంతో మీటింగ్‌కు బడా నిర్మాతల తహతహ..

# సంక్రాంతి సినిమాల బెన్‌ఫిట్ షో కోసమేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:**పుష్ప 2 తొక్కిసలాట ఘటన నేపథ్యంలో.. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల స్పెషల్ షోలకు అనుమతి నిరాకరిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఈ ఘటన 2025 సంక్రాంతికి వచ్చే సినిమాలపై భారీ ఎఫెక్ట్ పడనుందని సినీ వర్గాల్లో వినిపిస్తోంది. టిక్కెట్ల పెంపుదల మరియు స్పెషల్ షోలకి ప్రభుత్వం నుంచి అనుమతి రానుందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ఆసక్తిగా మారాయి.

(డిసెంబర్ 23న) నిర్మాత నాగవంశీ డాకు మహారాజ్ ప్రమోషన్స్ నేపథ్యంలో ప్రెస్ మీట్ పెట్టారు. బెనెఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం గురించి ఆయనకు ఈ సందర్భంగా ప్రశ్న ఎదురైంది. దీంతో సంక్రాంతి సినిమాలకు పెయిడ్ ప్రీమియర్స్ అవసరం లేదని నాగవంశీ చెప్పారు.




"ప్రస్తుతం తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ దిల్ రాజు యుఎస్‌లో ఉన్నారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాతనే టికెట్ల పెంపు అంశంపై చర్చిస్తామని నాగవంశీ అన్నారు. అంతేకాకుండా త్వరలో తెలుగు సినీ ప్రముఖులు అందరు కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే ఆలోచనలో ఉన్నామని నిర్మాత నాగవంశీ తెలిపారు. అలాగే దిల్ రాజు నిర్మించిన గేమ్ ఛేంజర్ మూవీ జనవరి 10న వస్తుంది. మా డాకు మహారాజ్ కి 2 రోజుల ముందే.. గేమ్ ఛేంజర్ వస్తుంది కాబట్టి.. వారు కూడా టిక్కెట్ల పెంపు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు. త్వరలో టిక్కెట్ల పెంపు, స్పెషల్ షోల విషయంపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని నాగ వంశీ చెప్పారు. ఇక సంక్రాంతికి రిలీజ్ కానున్న సినిమాలకి పెయిడ్ ప్రీమియర్స్ అవసరం లేదని.. తెల్లవారుజామున 4:30 గంటలకి సినిమా థియేటర్లో పడితే చాలు" అంటూ నిర్మాత నాగవంశీ చెప్పుకొచ్చారు.

మరి ఈ విషయంపై దిల్ రాజు టాలీవుడ్ బడా నిర్మాతగా ఆలోచిస్తాడా? గవర్నమెంట్ నియమించిన చైర్మన్ గా నిర్ణయం తీసుకుంటాడా అనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఇకపోతే బాలకృష్ణ డాకు మహారాజ్ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12 న థియేటర్స్ లోకి రానుంది. అలాగే వెంకటేష్ నటించిన సంక్రాంతి వస్తున్నాం మూవీ జనవరి 14 న రిలీజ్ కానుంది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ కుట్రలో అల్లు అర్జున్ పావుగా మారారు: డీకే అరుణ



**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ హీరో అల్లు అర్జున్ ఇంటిపై దాడిని బీజేపీ ఖండిస్తోందని ఆ పార్టీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇలాంటి దాడులను ఎవరూ సమర్థించరని చెప్పారు. పోలీసు అధికారులు ఇలాంటి ఘటనల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనుక కాంగ్రెస్ కుట్ర ఉందనిపిస్తోందని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కుట్రలో అల్లు అర్జున్ పావుగా మారారని డీకే అరుణ అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను రాజకీయాలకు వాడుకోవడం సరికాదని చెప్పారు. సీఎం పేరు మర్చిపోయానని అల్లు అర్జున్ అనడాన్ని కేటీఆర్ ట్రోల్ చేశారని... అందుకే అల్లు అర్జున్ ని రేవంత్ టార్గెట్ చేశారని విమర్శించారు. అల్లు అర్జున్ ని బలిపశువు చేశారని డీకే అరుణ అన్నారు. మీకు, కేటీఆర్ కు మధ్య ఉన్న వైరాన్ని సినిమా వాళ్లపై చూపవద్దని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు. సినీ ఇండస్ట్రీని రేవంత్ టార్గెట్ చేయడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పాయని విమర్శించారు.

## 5, 8వ తరగతులకు పబ్లిక్ ఎగ్జామ్స్.. ఫెయిల్ అయితే మళ్లీ అవే తరగతులు చదవాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**టెన్త్, ఇంటర్ లో పబ్లిక్ ఎక్జామ్స్ వలన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంత టెన్షన్ ఉంటుందో ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు ఆ పబ్లిక్ ఎగ్జామ్స్ ఫీవర్ 5, 8వ తరగతి విద్యార్థులకు కూడా మొదలు కానుంది.

కేంద్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్ పాలసీలో కీలక మార్పులకు తీసుకొచ్చింది. 5, 8వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నో డిటెన్షన్ పాలసీని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా విద్యాహక్కు చట్టానికి సవరణలు చేసింది. నూతనంగా తీసుకొచ్చిన పాలసీతో కేంద్రీయ విద్యాలయాలలో విద్యావిధానంలో రానున్న మార్పులు:

గతంలో ఉన్న నో డిటెన్షన్ పాలసీని రద్దు చేసినట్లు కేంద్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ విధానం ప్రకారం 5, 8 తరగతిలో ఫెయిల్ అయితే ఫెయిల్ అయినట్లే

ఫెయిల్ అయిన విద్యార్థులకు మరో రెండు నెలల్లో సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు.

సప్లమెంటరీ పరీక్షల్లో పాసైతే విద్యార్థులను పైతరగతులకు అనుమతిస్తారు

సప్లమెంటరీ పరీక్షల్లో ఫెయిల్ అయితే మళ్లీ అవే తరగతుల్లోనే కొనసాగాల్సి ఉంటుంది.

విద్యార్థులు ఫెయిల్ అయినా కూడా 8వ తరగతి వరకు స్కూల్ నుండి తొలగించరాదు

ఈ నిర్ణయం 3 వేల కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలకు వర్తిస్తుంది.

కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయం, సైనిక్ స్కూల్స్ మొదలైన విద్యా సంస్థలకు వర్తిస్తాయి.

2019 విద్యాహక్కు చట్టంలో మార్పులు చేస్తూ ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది

## అల్లు అర్జున్ విషయంలో.. అప్పుడు సహనం కోల్పోయా.. మీడియాకు పోలీస్ కమిషనర్ క్షమాపణలు




**హైదరాబాద్ పెన్ పవర్:**సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. నేషనల్ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ట్విట్టర్ లో పోస్టు పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ నిన్న ప్రెస్‌మీట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈ క్రమంలో మీడియా ఆయనను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీవీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని, ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయానని అన్నారు.

## సంధ్య థియేటర్ ఘటన: బాధిత కుటుంబానికి రూ. 50 లక్షల చెక్కు ఇచ్చిన పుష్ప2 నిర్మాత




**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కోమటి రెడ్డి.. ఈ విషయాన్ని ఇక రాజకీయం చేయవద్దని సూచించారు. సినిమా హీరోల ఇండ్లపై దాడులు చేయకూడదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బాబు పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని దేవుడి దయవల్ల త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సినిమా ఇండస్ట్రీ ఎక్కడికి వెళ్లడం లేదని అన్ని పుకార్లు ఎవరు నమ్మొద్దని మంత్రి స్పష్టం చేశారు..ఎవరి పైనా దాడులు చేసినా చట్టం ఊరుకోదని కఠిన చర్యలు తప్పవని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. ప్రతిపక్షాలు అనవసరం రాద్ధాంతా చేయొద్దన్నారు. సికింద్రాబాద్ సంధ్య థియేటర్ దగ్గర డిసెంబర్ 4న రాత్రి పుష్ప 2 ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ రావడం వల్ల తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే..ఈ ఘటనలో సినిమాకు వచ్చిన రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. గత 18 రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.తొక్కిసలాట ఘటన కేసులో ఏ11గా ఉన్న అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారు.

## టాలీవుడ్ ఏపీకి వెళ్తుందా..? అగ్ర నిర్మాత నాగవంశీ ఆన్సర్ ఇదే






**హైదరాబాద్ పెన్ పవర్:**అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 మూవీ సినీ ఇండస్ట్రీని షేక్ చేస్తోంది. పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట జరిగి ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె కుమారుడు చావు బతుకుల మధ్య ఉన్నాడు. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం గుర్రుగా ఉంది. ఒక్కరాత్రి జైల్లో ఉండివచ్చిన అల్లు అర్జున్ ఇంటికి క్యూ కట్టిన సినీ సెలబ్రెటీలు.. అదే సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన మహిళ కుటుంబాన్ని, ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న బాలుడిని సినీ ప్రముఖులు పరామర్శించకపోవడాన్ని సీఎం రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. పుష్ప 2 ఇన్సిడెంట్ ను దృష్టిలో పెట్టుకుని ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోస్, టికెట్ల రేట్ల పెంపు ఉండదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తేల్చి చెప్పింది. దీంతో టాలీవుడ్ ప్రొడ్యూసర్స్, ఎగ్జిబ్యూటర్స్ అయోమయంలో పడిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో ఇండస్ట్రీని ఏపీకి తరలిస్తారని జోరుగా ప్రచారం ఊపందుకుంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ టీడీపీ చీఫ్ చేసిన కామెంట్స్ ఈ వార్తలకు మరింత బలం చేకూర్చాయి.

ఈ క్రమంలో టాలీవుడ్ ఏపీకి తరలి వెళ్తోందని జరుగుతోన్న ప్రచారంపై టాప్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. ఫిల్మ్ ఇండస్ట్రీ ఏపీకి వెళ్తోందని వినిపిస్తోన్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. టాలీవుడ్ ఎక్కడకి వెళ్లదని.. ఇక్కడ హైదరాబాద్‌లోని ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. మేం ఎక్కడకి వెళ్ళమని..

ఇక్కడే ఉంటామన్న నాగవంశీ.. సొంతిల్లు ఇక్కడ ఉంటే ఇంకా వేరే దగ్గరకు ఎలా వెళ్తామని అన్నారు.

ఏపీ, తెలంగాణకు సమ ప్రాధాన్యత ఇస్తామని.. షూటింగ్స్, ఈవెంట్స్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉంటాయని స్పష్టం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి టాలీవుడ్‌కు అవసరమని అభిప్రాయపడ్డారు. ఇండస్ట్రీ ఏపీకి వెళుతుందనేది ప్రచారం కరెక్ట్ కాదని.. ఇది తప్పుడు ప్రచారమని వివరణ ఇచ్చారు. ఇక, బాలకృష్ణ హీరోగా నిర్మాత నాగవంశీ తెరకెక్కించిన డాకు మహారాజ్ మూవీ సంక్రాంతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. 2025, జనవరి 12వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలకు ఈ మూవీ సిద్ధంగా ఉంది. సినిమా విడుదల తేదీ దగ్గర పడటంతో మూవీ యూనిట్ ప్రమోషన్స్ జోరు పెంచింది. ఇందులో భాగంగానే సోమవారం నిర్వహించిన ప్రమోషన్స్ లో భాగంగా మాట్లాడుతూనే నాగవంశీ పై కామెంట్స్ చేశారు.

## సంధ్య థియేటర్ ఘటనపై కమెడియన్ రాహుల్ రామకృష్ణ యూటర్న్.. నిజం తెలిసిందంటూ నాటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న నటుడు!

- అల్లు అర్జున్ అరెస్ట్ విషయంలో పోలీసుల తీరును తప్పుబడుతూ పోస్ట్
- అప్పట్లో తన వద్ద సరైన సమాచారం లేకే అలా స్పందించానని వివరణ
- ఆ రోజు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ మరో పోస్ట్
- రాహుల్ నిర్ణయంపై నెటిజన్ల ప్రశంసలు



**హైదరాబాద్ పెన్ పవర్:**సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘట నలో పోలీసుల పనితీరును ప్రశ్నించడంతోపాటు నటుడు అల్లు అర్జున్‌కు అండగా నిలుస్తూ పోస్టు పెట్టిన కమెడియన్ రాహుల్ రామకృష్ణ ఇప్పుడు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్' ద్వారా తెలిపారు. ఆ రోజు ఏం జరిగిందో పూర్తిగా అర్థం చేసుకోకుండానే స్పందించానని, ఇప్పుడు నిజం తెలిశాక దానిని వెనక్కి తీసుకుంటున్నానంటూ చేసిన ఆయన పోస్టు వైరల్ అవుతోంది. నాటి తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత అందరిలానే స్పందించిన రాహుల్ రామకృష్ణ.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని, లా అండ్ ఆర్డర్ వైఫల్యం కనిపిస్తోందని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రదేశాలకు సెలబ్రిటీలు హాజరయ్యేటప్పుడు పోలీసులు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. సినిమా స్థాయిని గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎక్కుమంది వస్తారని తెలిసినప్పుడు ఆ మేరకు ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదని పోలీసులను ప్రశ్నించారు. అంతమందిని ఒకేసారి లోపలికి ఎందుకు అనుమతించారని నిలదీశారు. రాజకీయ పార్టీల సమావేశాల్లోనూ తొక్కిసలాట జరిగి కొన్నిసార్లు ప్రజలు మరణిస్తారని, అలాంటి వాటికి ఇంత వేగంగా ఎందుకు స్పందించరని, సినిమా విషయంలో ఇంత వేగంగా ఎందుకు స్పందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చూడాలని, ఇలాంటి ఘటనల్లో ఒక్కరినే బాధ్యులను చేయడం సరికాదంటూ ఆ రోజు పోలీసుల తీరును రాహుల్ తప్పుబట్టారు.బన్నీ అరెస్ట్ చిత్ర పరిశ్రమ వర్సెస్ ప్రభుత్వంగా మారి రచ్చకెక్కిన నేపథ్యంలో అసలు ఆ రోజు ఏం జరిగిందన్న దానిపై నిన్న పోలీసులు వివరంగా వీడియో రిలీజ్ చేశారు. అల్లు అర్జున్ థియేటర్‌కు ర్యాలీగా రావడం, థియేటర్‌లో కూర్చుని సినిమా చూడడం, ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాట.. రేవతి, ఆమె కుమారుడు కిందపడి నలిగిపోవడం, ఆ తర్వాత థియేటర్ నుంచి వెళ్తూ బన్నీ మరోమారు అభిమానులకు అభివాదం చేయడం.. వంటివన్నీ సమయంతో సహా వివరంగా చెబుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ వీడియో విడుదల చేశారు. ఈ నేపథ్యంలో రామకృష్ణ స్పందిస్తూ.. ఆ రోజు అసలు సరిగ్గా ఏం జరిగిందన్న సమాచారం తన వద్ద లేదని, అందుకే అలా స్పందించానని, ఆ రోజు చేసిన వ్యాఖ్యలను ఇప్పుడు వెనక్కి తీసుకుంటున్నానంటూ ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఈ పోస్టు వైరల్ కావడంతో యూజర్లు స్పందిస్తున్నారు. చాలా మంచి నిర్ణయమని, నిజం వైపు నిలబడటం అన్నింటి కంటే ముఖ్యమంటూ రాహుల్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉందని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు.

# నడకలో వేగంతో మధుమేహం, గుండె జబ్బులు దూరం!

- జపాన్‌లోని దోషిషా యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి
- స్థూలకాయంతో బాధపడుతున్న 25 వేల మందిపై పరిశోధన
- వేగంగా నడిస్తే గుండె, ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే నాళాల వ్యవస్థ పనితీరు మెరుగు



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రతి రోజు క్రమం తప్పకుండా నడవడం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చన్నది అందరికీ తెలిసిన విషయమే. తాజాగా జరిగిన మరో అధ్యయనం కూడా నడక ప్రాముఖ్యాన్ని తెలియజెప్పింది. అయితే, నడకలో కాస్తంత వేగాన్ని పెంచడం ద్వారా డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండొచ్చని జపాన్‌లోని దోషిషా యూనివర్సిటీ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడైంది. స్థూలకాయంతో బాధపడుతున్న 25 వేలమందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం బయటపడింది.

అధ్యయన వివరాలు 'సైంటిఫిక్ రిపోర్ట్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.వేగంగా నడిచే వారిలో డయాబెటిస్ ముప్పు 30 శాతం తక్కువైనట్టు అధ్యయనకారులు గుర్తించారు. హైపర్ టెన్షన్, రక్తంలో అసాధారణ లైపోప్రొటీన్ లెవల్స్ (డిస్లిపిడీమియా) ముప్పు కూడా చాలా తక్కువని తేలింది. నడక వేగానికి, సమగ్ర ఆరోగ్యానికి మధ్య సంబంధం ఉన్నట్టు పరిశోధకులు తేల్చారు. వేగంగా నడిచే వారిలో గుండె, ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే నాళాల వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉన్నట్టు గుర్తించారు. ఇది మెరుగ్గా ఉంటే జీవక్రియకు సంబంధించిన వ్యాధుల ముప్పు దూరంగా ఉంటుందని పరిశోధకులు వివరించారు.

# అల్లు అర్జున్‌పై కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందో విజివల్స్ సహా పోలీసులు వివరించారు: ఎంపీ చామల

### సంధ్య థియేటర్ ఘటనలో ఎవరినీ బాధ్యులు చేయడం లేదన్న ఎంపీ

### అనుమతి కోసం థియేటర్ దరఖాస్తు చేసింది... కానీ అనుమతి ఇచ్చారనడం అవాస్తవమన్న ఎంపి

### అల్లు అర్జున్ ఎవరో రాసిన స్క్రిప్ట్ చదివారని విమర్శ



**హైదరాబాద్ పెన్ పవర్:**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై నటుడు అల్లు అర్జున్‌పై కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందో పోలీసులు వివరంగా చెప్పారని కాంగ్రెస్ నేత, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతారాహిత్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చాలా స్పష్టంగా విజువల్స్‌తో సహా వివరించారని గుర్తు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... సినిమా పరిశ్రమ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు.

అల్లు అర్జున్ ఆ రోజు జైలు నుంచి బయటకు వచ్చాక చట్టానికి కట్టుబడి ఉంటానని బాధ్యతాయుతమైన పౌరుడిగా మాట్లాడారని తెలిపారు. ఈ ఘటనలో ఎవరినీ బాధ్యులుగా చేయడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సభలో వివరణ ఇచ్చారని తెలిపారు. సీఎం వాస్తవాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారన్నారు. థియేటర్ యాజమాన్యం అల్లు అర్జున్ రాక సందర్భంగా అనుమతి కోసం దరఖాస్తు చేసింది నిజమేనని... కానీ పోలీసులు అనుమతి ఇచ్చారని చెప్పడం అవాస్తవమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన రోజే అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారని గుర్తు చేశారు. రేవతి చనిపోయారని, ఆమె తనయుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి ఘటనలు జరిగితే భవిష్యత్తులో బెనిఫిట్ షోలకు అనుమతులు, ఇతర రాయితీలు ఉండవని సీఎం స్పష్టంగా చెప్పారన్నారు. సామాన్యులకు ఇబ్బంది కలిగే పరిస్థితి వచ్చినప్పుడు కఠిన నిర్ణయాలు తప్పవన్నారు.

సీఎం మాట్లాడిన రోజు అల్లు అర్జున్ మాట్లాడిన తీరును ఎంపీ తప్పుపట్టారు. ఎవరో స్క్రిప్ట్ రాసిస్తే అతను చదివారని విమర్శించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని అల్లు అర్జున్ చెప్పి ఉంటే రీల్ స్టార్ నుంచి రియల్ స్టార్‌గా ఎదిగేవారన్నారు.

అందరూ బాగుండాలని కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద ఏం జరిగిందో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారన్నారు. సినిమా పరిశ్రమపై అవగాహన లేని వ్యక్తికి టీఎఫ్‌డీసీ చైర్మన్ పదవి అప్పగిస్తే సమస్యలు పరిష్కారం కావేమోనని భావించి పరిశ్రమకు చెందిన వ్యక్తికి ఇచ్చామన్నారు. దిల్ రాజు అంటే ఈరోజు పరిశ్రమలో బ్రాండ్ అని పేర్కొన్నారు.

అంజయ్య ప్రభుత్వంలో సినిమా పరిశ్రమను హైదరాబాద్ కు తీసుకువచ్చే క్రమంలో ఫిల్మ్ నగర్‌లో స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. పద్మాలయ, రామానాయుడు స్టూడియోస్‌కు కూడా నాటి ప్రభుత్వం స్థలాన్ని ఇచ్చిందన్నారు. నిర్మాత, నటుడి నుంచి మొదలు కిందిస్థాయి కార్మికుడి వరకు బాగుండాలని తమ ప్రభుత్వం కోరుకుంటోందన్నారు.

## టిమ్స్ ఆస్పత్రి పనులు ఆలస్యం కావొద్దు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**టిమ్స్ ఆస్పత్రి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. గచ్చిబౌలిలోని టిమ్స్ ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించారు మంత్రి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. నాణ్యమైన విద్యా, వైద్యం అందుబాటులో ఉండలనేదే ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. 2025 జూన్ 2న ఎల్బీనగర్ టిమ్స్ ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. తెలంగాణలో ఎమర్జెన్సీ సర్వీస్ ప్రతి పేద వాళ్లకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం హైదరాబాద్ నలుమూలల టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం చేస్తుందన్నారు. పేదలు హాస్పిటల్ కు వెళితే 5 నుంచి 10 లక్షల రూపాయల ఖర్చవుతుందని.. పేదలకు భారం కావొద్దనే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ జాతీయ రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మాణం చేస్తున్నామన్నారు కోమటిరెడ్డి.టిమ్స్ హాస్పిటల్స్ అందుబాటులోకి వస్తే పేదలకు ఆరోగ్యంపై భరోసా వస్తుందన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఇప్పటి వరకు 40 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. మూసీ ప్రక్షాళన జరిగితే నల్గొండ రైతుల జీవితాలు మారుతాయన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ ప్రాజెక్ట్ ఆగదని.. త్వరలో టెండర్ల ప్రక్రియ మొదలవుతుందన్నారు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.

## అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఆరుగురికి బెయిల్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదివారం అల్లు అర్జున్ ఇంటిని ముట్టడించి దాడి చేసిన ఆరుగురునీ అరెస్టు విషయం తెలిసిందే. వారికి సోమవారం ఉదయం న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేసారు. సోమవారం ఉదయం వనస్థలిపురంలోని కమలానగర్ లో న్యాయమూర్తి ముందు నిందితులను పోలీసులు ప్రవేశపెట్టారు. ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున మరియు రెండు షూరిటీలు మూడు రోజులలో సబ్మిట్ చేయాలని, బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసారు.

## అల్లు అర్జున్ మృత్యుంజయ యాగం చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**బెయిల్ మీద ఉన్న అల్లు అర్జున్ ప్రెస్ మీట్ ఎందుకు పెట్టిండు. ఆయనకు సలహా ఇచ్చింది ఎవరు. శ్రీతేజ్ కోలుకోవాలని అల్లు అర్జున్ మృత్యుంజయ యాగం చేయాలని మాజీ ఎంపీ వి. హనుమంత రావు అన్నారు. శ్రీతేజ్ కోలుకోవాలని దేవుణ్ణి కోరుకుంటున్న. పుష్ప సినిమా టికెట్ రేట్ ను హోమ్ మంత్రిగా రేవంత్ రెడ్డి పెంచిండు. అల్లు అర్జున్ ఆలోచించాలి. పుష్ప సినిమాకు వచ్చిన డబ్బులు యాదగిరిగుట్ట దగ్గర ఉన్న వెంకటేశ్వర స్వామి ఉండిలో వేయండి. పొలిటికల్ పార్టీలు ఎంత సేపటికి రాజకీయ కక్ష అంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి క్షక్ష సాధింపు చర్య అంటుండు. మా కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ . మణిపూర్ లో 90 మంది చనిపోయారు . అక్కడ లాడఆర్డర్ లేదు. తెలంగాణలో లాడ ఆర్డర్ ఉంది. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ తప్పొద్దని సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకుండు. సంజయ్ దత్ విషయంలో ఆయన తండ్రి కాంగ్రెస్ ఎంపీ సునీల్ దత్ కొడుకు తప్పు ఒప్పుకుండు. అల్లు అర్జున్ తండ్రి అరవింద్ కూడా ఆలోచించాలి. బీజేపీ,బీఆర్ఎస్ లు శవాల మీద పేలాలు ఎరుకునే రకం. ఇప్పటికైన రాజకీయ డ్రామాలు ఆపండని అన్నారు.

## రైతు ప్రయోజనాలను కాపాడండి బ్యాంకర్ల భేటీలో మంత్రి తుమ్మల

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశములో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు. తుమ్మల మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొనే పథకాల రూపకల్పన చేయాలని విజ్ఞప్తి చేసారు. వ్యవసాయ యాంత్రికరణ ప్రదర్శన ప్రాజెక్టును బ్యాంకర్లు స్వంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేయాల్సిందిగా సూచించారు. డ్రోన్ లు అధికమొత్తంలో ప్రోత్సహించాలని బ్యాంకర్ల కి సూచించారు. ప్రభుత్వ పరంగా చేసి కార్యక్రమములను అన్నిటికీ తోడ్పాటు ఇవ్వాలని బ్యాంకర్ల కోరారు. వ్యవస్థల విశ్వసనీయుతను కాపాడే విధంగా బ్యాంకర్ల కృషి చేయాలని అన్నారు.

## ట్రాఫిక్ అసిస్టెంట్లు గా ట్రాన్స్ జెండర్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు సోమవారం నుంచి విధులకు హాజరవుతున్నారు. దాదాపు 39 మంది ట్రాన్స్ జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా మారారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన వీరికి 15 రోజుల శిక్షణ పూర్తి అయింది. డ్యూటీలో క్రమశిక్షణ, పనితీరుపై వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

## మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్ పెన్ పవర్:** అయ్యప్ప సొసైటీలో పాముపర్తి నవదీప్ సాయి చరణ్ డ్రగ్స్ అమ్ముతున్నారనే సమాచారం అందిండంతో ఎస్ టి ఎఫ్ టీం దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో ఇద్దరి నుంచి 3.2 గ్రాముల ఎండిఎం 66 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్టిఎఫ్ నాగరాజ్ తెలిపారు. నిందతులిద్దరిపై కేసు నమోదు చేసారు.

## కస్టమర్లపై హోటల్ సిబ్బంది దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** పూడూర్ మండలం చిట్టెంపల్లి గేట్ దగ్గర ఉన్న నక్షత్ర హోటల్ యజమాన్యం నిర్వాహకులు కస్టమర్లపై లాఠీలతో దాడి కి దిగారు. చిట్టెంపల్లి గేటు దగ్గర నక్షత్ర హోటల్ యజమాన్యం పనిచేసే వారంతా కలిసి చేవెళ్ల మండలానికి చెందిన ఘనపురం గ్రామస్తులు ( కస్టమర్లు ) పై ఘోరంగా దాడి చేశారు. బిర్యానీలో పాత్రలు తోమే స్కబ్బర్ (గన్ని ) వచ్చిందని హోటల్లో సిబ్బందిని ని అడగడం జరిగింది. పనిచేసేవారు యజమానులకు చెప్పగా. యజమాని వచ్చి మీరు ఓటల్ కు వచ్చినప్పుడల్లా ఏదో ఒక సమస్య చూపిస్తున్నారు ఏంటి రా.. అని చేవెళ్ల మండలానికి చెందిన ఘనపురం గ్రామస్తులను నక్షత్ర హోటల్ యజమానులు, పనిచేసేవారు వెంటపడి లాటిలు తీసుకొని ఇష్టమొచ్చినట్టుదాడి చేశారని బాధితులు ఆరోపించారు..

## అనురాగ్ యూనివర్సిటీ బస్సుల వల్ల భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లా నారపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జోడిమెట్ల వద్ద నారాపల్లి ఎంజీఆర్ థియేటర్ నుంచి జోడిమెట్ల మెగా కంపెనీ యూటర్న్ వరకు భారీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. సోమవారం ఉదయం నుండి సుమారు 50 , 60 అనురాగ్ యూనివర్సిటీ బస్సుల వల్ల భారీ ట్రాఫిక్ జామ్ తో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ప్రతిరోజు అన్నోజిగూడ ఫ్లైఓవర్ కింద నుంచి యూటర్న్ చేసుకొని జోడిమెట్ల వైపు వెళ్లి అనురాగ్ యూనివర్సిటీ బస్సులు ఈరోజు జోడిమెట్ల నుంచి యూటర్న్ చేయడం వల్ల వరంగల్ నుంచి ఉప్పల్ వచ్చే వాహనాలు, అలాగే ఉప్పల్ నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు భారీగా నిలిచిపోయాయి. అక్కడే ఉన్న ట్రాఫిక్ ఎస్సై యూనివర్సిటీ బస్ డ్రైవర్లను మందలించి అన్నోజిగూడ ఫ్లైఓవర్ వైపు వెళ్లాలని చెప్పాల్సిన ఎస్ఐ దగ్గరుండి ట్రాఫిక్ ని ఆపి మరియు యూనివర్సిటీ బస్సులను పంపించడం జరుగుతుంది. సుమారుగా గంట నుంచి ఇలాగే ట్రాఫిక్ జామవుతుందని స్థానికులు ఆరోపించారు. భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వడంతో స్కూల్ బస్సులు, ఇతర కాలేజీ బస్సులు, ఆర్టీసీ బస్సులు వాహనాలు భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యాయని స్థానికులు ప్రజలు , వాహనదారులు ఆగ్రహం చెందారు

# తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్
- శ్రీతేజ్ కోలుకోవడానికి చాలా సమయం పట్టేలా ఉందన్న మంత్రి
- సంధ్య ఘటనను రాజకీయం చేయడం సరికాదని వ్యాఖ్య
- అల్లు అర్జున్ ఇంటిపై జేఏసీ నేతల దాడిని ఖండించిన మంత్రి



**హైదరాబాద్ పెన్ పవర్:**సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని, కోలుకోవడానికి చాలా సమయం పట్టేలా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి చెందారు. ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈరోజు శ్రీతేజ్‌ను మంత్రి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సంధ్య థియేటర్ ఘటనపై రాజకీయం చేయడం సరికాదన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారన్నారు. సినిమా పరిశ్రమకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అల్లు అర్జున్ ఇంటిపై నిన్న విద్యార్థి జేఏసీ నేతలు చేసిన దాడిని మంత్రి ఖండించారు. అల్లు అర్జున్ ఇంటిపై జేఏసీ నేతల దాడి సరికాదన్నారు. ఇళ్ల మీద దాడులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# క్రిస్మస్ వేడుకలు 2024 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, నియోజకవర్గంలోని 7 మండలాల నుండి హాజరైన ఫాస్టర్లు, క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది.ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుంది.

భవిష్యత్ లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వండి.హుస్నాబాద్ లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి స్థలం అప్పగించాలి.మత



విశ్వాసం ఏసు ప్రభువు యొక్క ఆలోచన విధానం ప్రేమ ఆప్యాయతలు ముందుకు తీసుకుపోతున్నం.నిత్యనూతనంగా 2 వేల సంవత్సరాల క్రితం ఏసు ప్రభువు జన్మించినప్పటికి ఆయన ప్రార్థనలు ప్రేమ ఆప్యాయతలతో ముందుకు పోతున్నాం.మానవీయ విలువలతో అందరూ కలిసి ఉండి ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ ఆప్యాయతలు ముందుకు పోవాలి.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్న.ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువునువేడుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి అందరూ బాగుండాలి. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నం.

# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు సినీ ఇండస్ట్రీలో చలనం

**హైదరాబాద్ పెన్ పవర్:**సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ని సోమవారం ప్రముఖ సినీ నటుడు ఆర్. నారాయణ మూర్తి పరామర్శించారు. తెల్లవారితే పుష్ప-2 సినిమా విడుదలవు

తుందనగా డిసెంబర్ 4వ తేదీ రాత్రి హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో వేయడం, ఆ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో దిల్‌సుఖ్ నగర్‌కు చెందిన రేవతి మృతి చెంద డం, ఆమె కుమారుడు శ్రీతేజ్ అపస్మారక స్థితికి చేరుకొని చికిత్స పొందు తున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ప్రముఖ సినీ, రాజకీయ ప్రముఖులు శ్రీతేజ్ చికిత్స పొందుతున్న కిమ్స్ ఆసుపత్రికి క్యూ కట్టారు. తాజాగా ప్రముఖ నటుడు ఆర్.నారాయణ మూర్తి సికింద్రాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ కి చేరుకున్నారు.

బాలుడి ఆరోగ్యస్థితిపై అరా తీశారు. రేవతి భర్త భాస్కర్ కి ధైర్యం చెప్పారు. ఇప్పటికే 'పుష్ప 2' టీమ్ నుండి సుకుమార్, జగపతి బాబు, మైత్రీ నిర్మాతలు కలిశారు. వీరితో పాటు అల్లు అరవింద్, బన్నీ వాసులు కూడా కలిసి అండగా ఉంటాం అని భరోసానిచ్చారు.

మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి టాలీవుడ్ చిత్ర పరిశ్ర మకి చెందిన సెలబ్రిటీల పై మండిపడిన విషయం తెలి సిందే. ఆయన మాట్లాడు తూ. బాధితులను ఆదుకో వడానికి సినీ ప్రముఖులు ఎవరూ ఆసక్తి చూపించ లేదు. కానీ అల్లు అర్జున్ కోసం క్యూ కట్టిన సినీ ప్రముఖులు బాధితులనుపరామర్శించడానికి ముందుకు రాలేదు.

దీనిని బట్టి చూస్తుంటే అసలు సినీ ప్రముఖులు ఏం కోరుకుంటున్నారనేది నాకు అర్థం కావడం లేదు. అసలు అల్లు అర్జున్‌కు ఏమైంది. అంతగా ఇంటికి క్యూ కట్టి నన్నుతిడుతున్నారు. అల్లు అర్జున్‌కు ఏమైనా కాలు విరిగిందా. చెయ్యి విరిగిందా? ఎందుకు అంతగా పరామర్శిస్తు న్నారు.సినిమా వాళ్లపై నాకు కోపం ఎందుకు ఉంటుంది? సినిమా వాళ్లు బాధ్యతగా వ్యవహరించాలి" అని చేసిన వ్యాఖ్యలకు చిత్ర పరిశ్రమ కదులుతున్నట్లు తెలుస్తోంది.